

# అడల్ట్స్ ఓన్లీ!

# శ్రీమతిమంత్రం

## -యన్.కె.నాగేశ్వరరావు

"బాబుగోరూ" ఆమె పిలుపు వినిపించి చదూతున్న పేపర్లోంచి తలెత్తి అటుచూసాను.

అక్కడ నందిని నిల్చొనుంది.

పొడవూ పొట్టీకాని సమానమైన హైట్... చామనఛాయ వొంటి రంగుతోనూ... పాతికేళ్ల వయస్సు తెచ్చిన పరువం తాలూకు హంగు, పొంగులతో సుమారుకు కాస్తంత ఎక్కువ అందంగానే వుంటుంది నందిని.

ఒక్క మాటలో చెప్పాలంటే ఒంటరి బ్రహ్మచారులైనా... పెళ్లయ్యి వొంటరిగా వుంటున్న సంసారులకైనా కాస్తంత చపలం కల్గించేట్టుగా వుంటుందామె.

ఆమె మా ఇంట్లో పనిమనిషి.

అయితే ఆమెది మా ఇంట్లో ఫుల్‌టైమ్ జాబ్‌కాదు. పార్ట్‌టైమ్. అంట్లు తోమడం, మాసిపోయిన దుస్తులేమన్నా ఉంటే వాటిని వుతికి ఆరేసి చక్కగా ఇస్త్రీ చేసి పెట్టడం అంతే. ఈ పనులకుగాను నెలకు వాలుగొందలు పుచ్చుకుంటుంది.

నేను బ్రహ్మచారినికాను. పెళ్లయినవాడినే. అయితే ప్రస్తుతం శ్రీమతి ఇంటలేదు. తొలి పురిటికోసం వాళ్లింటికెళ్లింది. అదీ నిన్న సాయంకాలమే.

ఆమె అలా పుట్టింటికెళ్తూ తను లేకపోయినా యధాప్రకారం అన్ని పనులూ ఇక్కడ చేసుకుపొమ్మని నందినికి చెప్పింది.

ఇప్పుడు నందిని మా ఇంట్లో చేసే పనుల్లో వండి వుడకేయడం, ఆనక వాటిని నాకు వడ్డించడం అనే పనులు కూడా కొత్తగా వచ్చి చేరాయి.

అదనంగా ఆమె చేస్తున్న ఈ పనులకు ప్రత్యేకించి ఇంత ఇవ్వమని నందిని అడక్కపోయినా నా శ్రీమతి వచ్చాక ఎంతో కొంత ఇస్తాననే చెప్పింది.

"ఏంటలా సూత్తన్నారు?" అని కిసుక్కున నవ్వింది నందిని.

"కాఫీ తీసుకొచ్చినా... ఉచ్చుకోండి బాబుగోరూ! అవతల టవ్వుమీద కుక్కారు కెవ్వుమంటు కూతెట్టేట్టుంది" నా చేతిలో కాఫీ కప్పు పెట్టి అక్కడ్నుంచి కిచెన్‌లోకి వెళ్లిపోయింది నందిని.

నేను ఉలిక్కిపడ్డాను. కాఫీని సిప్‌చేస్తూ ఆలోచనల్లో పడ్డాను. వెంటనే పుట్టింటికెళ్లిన రాగిణి గుర్తుకొచ్చింది.

నా భార్య పేరు రాగిణి.

ఆమె పొడవుగా నా అంత ఎత్తుంటుంది. ఇద్దరం ఎదురెదురుగా నిల్చొని మా ఇద్దర్లో ఏ ఒక్కరం తల వొంచకుండా తల ఎత్తకుండా అలాంటి అలాంటి ఇబ్బందులు ఏవీ లేకుండా ఒకరినొకర్ని ముద్దాడుకోగలం (పెదవుల్నే సుమా!)

మా ఇద్దరి నాసికలు కూడా మేం ఎదురెదురుగా నిలబడ్డప్పుడు ఒకటికొకటి ఢీ కొట్టుకునేలానే వుంటాయి. ఆమె నాకంటే నాలుగేళ్లు చిన్నది. నేను నా భార్యను బాగా ప్రేమిస్తున్నాను. ఆమె కూడా నన్ను అలాగే ప్రేమిస్తోంది. మా ఇద్దరి మధ్యా ఏ రహస్యాలూ లేవు.



నా కాలేజీ లైఫ్‌లోనూ, ఉద్యోగ జీవితంలోనూ తారసపడ్డ అమ్మాయిల గురించి

**... శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ ... శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!**

వెలగబెట్టిన ప్రేమ వ్యవహారాల గురించి ఆమెకు చెప్పేస్తే... ఆమె తను కాలేజీలో చదువుకుంటున్నప్పుడు వెంటాడిన కుర్ర కోతుల గురించి, ఇంటివరకూ దిగబెట్టే డ్యూటీని రోజూచేసే బాడీగార్డు టైపు కుర్రకారు గురించి నాతో చెప్పేసింది.

మా కాపురంలో నిజాయితీ అనేది అలా వచ్చి చేరిపోయింది.

కాకపోతే పురుష సహజమైన చపలత్వం మాత్రం నాలో బాగావుంది.

ఆ చపలత్వం కారణంగానే నందినిపట్ల నాలో తెలీని ఆకర్షణ పెరగడం ప్రారంభమయ్యింది.

ఆమె మా ఇంట పని చేయడానికి వచ్చి ఏడాదవుతోంది. అప్పట్నుంచి ఎక్కడికక్కడ మంచి బిగువులూ, పొంకాలతోను, ఉత్సాహంగా, హుషారులతోనూ కలివిడిగా తిరిగే నందినిని తలచుకుంటూ అప్పుడప్పుడు ఊహాలోకాల్లో విహరిస్తుంటాను.

తీరా వాస్తవంలోకి వచ్చేసరికి మాత్రం అలా ఆలోచనలు సాగించినందుకు పాపభీతితో తప్పు తప్పునుకుంటూ చెంపలేసుకుంటూ వుంటాను. ఇది నాకు ఈ మధ్యకాలంలో రొటీనయిపోయింది.

''బాబుగోరూ! ఫ్రిజులో సిక్కుడుకాయలున్నాయి. ఏపుడెట్టమంటారా? కూరే వొండెయ్యనా'' నేను ఖాళీ చేసిన కాఫీ కప్పును తీసుకెళ్లడానికి వచ్చిన నందిని అడిగింది.

''నీ ఇష్టం వచ్చింది చెయ్. ఏంచేసినా ఫర్వాలేదు'' దగ్గరగా నిల్చొన్న ఆమెనే చూస్తూ అన్నాను.


వంట పని చేస్తూ వచ్చిందేమో పైట స్థానభ్రంశం చెందినా పట్టించుకోకుండ ఆలాగే వదిలేసింది. పైట చాటులేని ఆ పొంగులు నాకళ్లల్లోకి గుచ్చుకుపోతున్నట్లుగా వున్నాయి.

నా వైనం గమనించిన నందిని కిసుక్కున నవ్వింది.

అలా నవ్వడం ఆమెకలవాటో, లేకపోతే నా పరిస్థితిని గ్రహించి టెక్నిక్‌గా అలా నవ్వుతోందో నాకు అర్థం కాలేదు.

''అయితే ఏపుడే ఎట్టేతాను బాబుగోరు'' అంటూ క్షణంలో కిచెన్‌లోకి మాయమైపోయింది నందిని.

ఆమె అలా వెళ్లగానే కుర్చీలోంచి లేచి ఆఫీసుకెళ్లేందుకు తయారు కాసాగాను. అప్పుడూ నా తలపుల్లో నందినే వుంది.



Aకార్టూన్

★★★

రాగిణి దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరాన్ని నేను ఆఫీసునుంచి రాగానే అందించింది నందిని.

అప్పటికి రాగిణి పుట్టింటికెళ్లి పదిరోజులైనట్టుంది.

పెళ్లయిన తర్వాత క్షణం కూడా భార్యని విడిచి దూరంగా వుండి ఎరుగనేమో ఆ ఉత్తరమే రాగిణి వచ్చి నిల్చున్నట్లుగా అనిపించింది. గబగబా ఆ ఉత్తరం విప్పి చదివాను.

మామూలే! కాన్పు నెలాఖరుకు రావచ్చని డాక్టర్ చెప్పారని, తన ఆరోగ్యం బాగానే వుందని, మీరు మాత్రం నామీద బెంగ పెట్టుకోకుండా, వేళకు భోజనం చేసి రోడ్లు కొలుస్తూ వీధుల్లో తిరగకుండా ఆఫీసు అయిన తరువాత ఇంటి దగ్గరే వుండమని... ఇలా చాలా చాలా రాసింది. ఆఖర్న మాత్రం తనకూ నాకూ మాత్రమే అర్థమయ్యే కొన్ని స్వీట్ నథింగ్స్ రాసి ముగించింది.

నేను ఉత్తరం చదవడం ముగించేంతవరకూ నా ముందే నిల్చున్న నందిని నేను ఉత్తరం మడత పెడుతుండడం చూసి-

''బాబుగోరూ! ఆ ఉత్తరం అమ్మగోరికాడ్నుంచే నాగుంది. ఆయమ్మగారికి వొంట్లో ఎలాగుందేటి?'' అడిగింది నందిని.

''బాగుందని'' చెప్పి తలెత్తి ఆమెవంక చూసాను.

నేను రావడానికి ముందే స్నానం చేసినట్టుందేమో కళగా కడిగిన ముత్యంలా వుంది. రాగిణి వెళ్లినప్పట్నుంచీ ప్రొద్దుట ఇంటి దగ్గర్నుంచి వచ్చి కాఫీ కలిపి ఇవ్వడం దగ్గర్నుంచి సాయంత్రం నేను ఆఫీసు నుంచి వచ్చేంతవరకూ ఇక్కడే వుంటోంది. రాత్రి ఏడుగంటలు దాటాకే నాకు భోజనం చేయడం అలవాటు. అది కాగానే మిగిలిన పదార్థాలను తీసుకుని ఇంటికెళ్లిపోతుంది. మళ్లీ ప్రొద్దుటే రాక.

నేను ఆఫీసుకెళ్లిన తరువాత ఇంట్లో నందినిదే ఇష్టారాజ్యం.

బాత్రూంలో దూరి చక్కగా షవరుతిప్పి స్నానం చేస్తుంది. బెడ్‌రూంలో చేరి మధ్యాహ్నం పూట చాప పరచుకుని ఫేను పెట్టుకుని మరీ హాయిగా చిన్న కునుకు తీస్తుంది.

ఆమెకు పెళ్లయి ఇల్లున్నా మొగుడు మాత్రం నెల్లూరుకు దగ్గర్లోని ఏదో ఫ్యాక్టరీలో పని చేస్తున్నందున ముసలి అత్తామామల్ని చూసుకుంటూ వున్నందునేమో వాళ్ల ఆలనా పాలనా పగలు ప్రక్కింటి వాళ్లకప్పగించి రాత్రి ఇంటికెళ్లేవరకూ ఎక్కువ సమయం ఇక్కడే గడిపేస్తుంది.

ఈ పదిరోజులుగా ఇక్కడి తిండి బాగానే దొరుకుతోంది నందినికి. అందులోనూ నేను తినేది తక్కువ, మిగిల్చేది ఎక్కువ కావడంవల్ల అలా మిగిలిపోయిన అన్ని పదార్థాలను పగలు నందినే ఆరగించేస్తుంది. రాత్రిళ్లు మట్టుకు ఇంటికి వెళ్తూ కొంత పట్టుకెళ్తుంది.

ఈ ఇంటి తిండి వంటబట్టడం వల్లనో ఏమో ఈమధ్య నందిని వొళ్లు మరీ మెరిసిపోతూ కనిపిస్తోంది. ఒకవేళ పదిరోజులుగా భార్య గాలి నాకు తగలకుండా పోయినందువల్లనే నా కళ్లకు నందినలా కొత్త సొగసుల్తో కనిపిస్తుందేమోనన్న అనుమానం కూడా నాకు వుంది.

అయితే అందులో ఏది నిజమో నాకు అంతు పట్టడం లేదన్నది మాత్రం నిజం.

A జోక్స్

**జాగ్రత్త**

''రేయ్ ఒలియ్యా! నేను ఈరోజు వూరెళు తున్నాను. రెండు రోజులు రాను. ఇంటి దగ్గర అమ్మగార్ని జాగ్రత్తగా చూసుకోవాలి సుమా?'' అన్నాడు యజమాని నౌకరుతో.

''ఆరోజు కోసమే కదా! నేను ఎంతోకాలం ఎదురు చూస్తుండేది బాబయ్యా?'' అంటూ నాలిక్కరుచుకున్నాడు నౌకరు.

-నెట్టూరి లక్ష్మణరావు
(పొదలకూరు)

**చెయ్యాలా!**

''ఇదేమిటి పంకజం.. ఇలా నా దగ్గర కూచుని, నేను తొడుక్కున్న షర్ట్ గుండీలు విప్పడం, పెట్టడం చేస్తున్నావు. ఏంటి సంగతి.''

''భార్య భర్తను ఏదైనా కోరిక కోరాలంటే అతని దగ్గర కూచుని, ఇలా చేస్తూ కోరాలటండీ, మా అమ్మ చెప్పింది.''

''మరి భర్త భార్యనేదైనా కోరిక కోరాలంటే, ఆవిడ జాకట్టు గుండీలు ఇలా చెయ్యాలా?''

-వి.వి. సీతారామదాసు
(గుంటూరు)

పెళ్ళయిన బ్రహ్మచారి కంటే పెళ్ళయి భార్య దూరంగా వున్న వొంటిరి సంసారివల్లనే ప్రమాదం ఎక్కువని ఎక్కడో చదివిన గుర్తు. అందువల్లనేనేమో నందినితో మాటలు పొడిగిస్తూ-

''ఇదిగో నందిని! మీ అమ్మగారు నన్ను జాగ్రత్తగా చూసుకొమ్మని నీకు మరీ మరీ చెప్పమన్నట్లు రాశారిందులో'' అన్నాను ఆమెకు బాగా దగ్గరగా వెళ్ళి బుగ్గమీద చిన్నగా చిటికవేస్తూ.

నా చర్యకు కించిత్ కూడా ఆశ్చర్యం ప్రకటించకుండా అలవాటుగా మళ్ళీ కిసుక్కున నవ్వింది నందిని.

''నాను మీకేటి నోటు సేత్తున్నాను బాబూ! మీరేది వొండెట్టమంటే నానదే వొండెడతన్నాను. ఈ ఇసయమే అమ్మగోరికి నేసెప్పినట్లు రాసెయ్యండీ'' చెప్పి నా స్నానం కోసం బాత్రూమ్‌లో వేడినీళ్ళు పెట్టడం కోసం వెళ్ళిపోయింది ఆమె.

**వంట పని చేస్తూ వచ్చిందేమో పైట స్థానభ్రంశం చెందినా పట్టించుకోకుండ అలాగే వదిలేసింది. పైట చాటులేని ఆ పొంగులు నాకళ్ళల్లోకి గుచ్చుకుపోతున్నట్లుగా వున్నాయి. నా వైనం గమనించిన నందిని కిసుక్కున నవ్వింది. అలా నవ్వడం ఆమెకలవాటో, లేకపోతే నా పరిస్థితిని గ్రహించి టెక్నిక్‌గా అలా నవ్వుతోందో నాకు అర్థం కాలేదు.**

నా స్నానం తరువాత భోజనం అవ్వంగానే ఎప్పటిలాగే అన్నీ సర్దుకుని వాళ్లింటికెళ్లిపోయింది నందిని. ఆ రాత్రీ రాగిణి లేని మిగిలిన తొమ్మిది రాత్రుల్లానే నందిని ఆలోచనలతో కలత నిద్రే అయ్యింది నాకు.

★★★

ట్రిమ్‌గా తయారై హుషారుగా విజిలేసుకుంటూ అద్దంలో నన్ను నేను చూసుకుంటూ టక్‌ను సవరించుకుంటున్నాను.

''బాబుగోరూ'' వెనుక నుండి నందిని పిలుపు.

''వ్వాట్ నందినీ'' వెనక్కి తిరిగాను.

ఎదురుగా నందిని. ఆమె చేతిలో ఏదో చీటీ వుంది.

దాన్ని నాకు అందిస్తూ-

''నానే ఎల్లి తెచ్చుకోనేదాన్నిగానీ నాలాంటి ఆడకూతురు ఈటికోసం ఆ సాపుకాడికెల్తే అక్కడ అంతా ఇంతగా సూత్తారని... మీరేటనుకోకుండా ఈటిని సాయంకోలం ఇంటికొచ్చేప్పుడు అట్రండి...'' అంది నందిని.

''ఇంతకీ ఈ మందులు దేనికి నీకు?''

ఎవరో పిఎమ్‌పీ రాసిన మెడికల్ ప్రిస్క్రిప్షన్ కాగితం అది. ఆ సంగతి తెలుస్తూందిగానీ అందులో రాసిన మందుల పేర్లే అర్థంకాక ఆ కాగితాన్ని అందుకుని చూసింతర్వాత అడిగాను నేను.

''అబ్బా! నాకు పెద్ద సిగ్గేత్తంది బాబూ'' అంటూ లోపలికి తుర్రుమంది ఆమె. కిసుక్కున నవ్వడం అనే చర్య అంతకుముందే జరిగిపోయింది.

ఆ క్షణం నందిని ప్రవర్తన నాలో పెద్ద పజిల్లై కూర్చుంది.

ఆడదానిగా ఆమె బయటకు వెళ్ళి తనకు తానుగా కొనలేని మందులు... అసలు వాటి పేర్లే చెప్పడానికి ఆమె సిగ్గుపడేటటువంటి మందులు...అంటే?

'అసలు ఏమై వుంటాయివి?'

ఎలా ఆలోచించుకోవడానికీ పాలుపోలేదు. ప్రిస్క్రిప్షన్ కాగితాన్ని జేబులో పెట్టుకుని ఆఫీసుకెళ్లిపోయాను. అక్కడ కూడా నా జేబులో వున్న కాగితంలోని మందుల గురించే నా ఆలోచనంతా.

సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వెళ్తూ తెలిసిన మెడికల్ షాపు దగ్గర ఆగాను. షాపతనికి జేబులోంచి ప్రిస్క్రిప్షన్ కాగితం తీసి అందించాను.

అది చూసిన అతను నావంక చూసి కళ్లెగరేస్తూ నవ్వాడు. ఆ నవ్వు చాలా చిత్రంగా వుంది.

'చాలా కథ నడిపేరే. మొత్తానికి గ్రంథసాంగులే మీరు' అనే భావం ఆ నవ్వులో వున్న సంగతి అతనిచ్చిన మందులు చూడగానే తెలిసింది.

అవి అబార్షన్ కోసం వినియోగించే రెండురకాల టాబ్లెట్లు.

ఒకరకం ప్యాక్ గ్రీన్ కలర్‌లోనూ, రెండోరకం ప్యాక్ పింక్ కలర్‌లోనూ వున్నాయి.

'అమ్మ నందినీ! ఎక్కడో హిస్టరీ స్టార్ట్ చేసేసావన్నమాట' అంతరంగంలో అనుకుని బిల్ పేచేసి మందులతో షాపు నుంచి బయటపడ్డాను.

ఇంటికి ఎలా చేరానో నాకే తెలీదు.

నవ్వుతూ ఎదురొచ్చింది నందిని గేటు దగ్గరే.

''తెచ్చారా?'' అడిగింది చెయ్యి చాస్తూ.

ఆమె ముఖం చూడ్డానికి ఇష్టం లేనట్టు ముఖం ప్రక్కకు తిప్పుకుని జేబులోంచి రెండు ప్యాక్‌లను తీసి ఆమెకు ఇచ్చాను.

''మీ రుణం ఎలా తీర్సుకోను బాబుగోరూ'' అనేసి మందుల్తో లోనికెళ్లిపోయింది నందిని.

నేను స్కూటర్ పార్క్ చేసి ఇంట్లోకి వెళ్లకుండా లాన్‌లోనే వుండిపోయాను.

కొద్దిసేపటి తరువాత నందిని బయటకు వచ్చి-

''ఏటి బాబుగోరూ! ఇక్కడే కూకుండి పోయారేటి? స్నానం అదీ సెయ్యరా ఏటి మరి?'' అడిగింది.

''అవన్నీ తర్వాత చేస్తానుగానీ నువ్వు వంటపని తొందరగా పూర్తి చేసుకుని ఇంటికెళ్లిపో. నాకు సరిపడా భోజనం వుంచి మిగతా పదార్థాలు పట్టుకెళ్లు. రేపు ఉదయం వచ్చి అంట్లు పని చూద్దువుగాని''

నా మాటలకు వింతగా నా వంక చూసి వుంటుంది నందిని. నేను మాత్రం ఆమెవైపు చూడకుండానే వున్నాను.

అరగంట తరువాత నేను చెయ్యమన్నట్లే చేసి నందిని వెళ్లిపోయిన తర్వాతే నేను ఇంట్లోకి అడుగుపెట్టాను.



## ఇతిహాస

ట్వింకిల్ ఖన్నా-అజయ్ దేవ్‌గన్ జంటగా నటించిన 'ఇతిహాస్' చిత్రం ఒక సరికొత్త 'ఇతిహాస' (చరిత్ర) సృష్టిస్తుందని తెగ ప్రచారం జరిగింది. తీరా సినిమా రిలీజ్ అయ్యాక తెలిసింది- ఏ చరిత్రా సృష్టించలేని ఓ మామూలు చిత్రమని. అయితే ఎలాంటి 'చరిత్రా' సృష్టించకపోయినా ఓ సరికొత్త ప్రేమకథకి మాత్రం పునాది పడిందని అంటున్నారు సినీ జనాలు. ఇన్నాళ్లూ కాజోల్ బాయ్ ఫ్రెండ్‌గా పాపులర్ అయిన అజయ్‌దేవ్‌గన్ ఇకపై ట్వింకిల్‌కి జిగ్రీ దోస్తుగా మారనున్నాడని చెవులు కొరుక్కుంటుంటే కాజోల్‌కి ఒళ్లు మండి గుర్రుగా చూస్తోందట.

-జె.ఎం.

ఆరోజు మొదలు నందిని ఉనికి అంటేనే నాలో భయం పెరగసాగింది.

ఆ టాబ్లెట్లు వాడుతోందంటే మొగుడు వూర్లోకాక దూరంగా వుండడంవల్ల ఎక్కడో ఎవర్తోనో కక్కుర్తిపడి ఆ పని తాలూకు పరిణామాన్ని చెరిపేసుకుంటున్నదన్నమాట.

ఒకవేళ ఆమె వాడుతోన్న మాత్రలు సక్రమంగా పని చేయకపోతే?

రాగిణి ఊర్లో లేదు కనుక ప్రతిరోజూ నందిని ఈ ఇంట్లోనే వుంటోంది కనుక జనానికి తనమీదే తప్పకుండా అనుమానం ఏర్పడవచ్చు. తర్వాత జరిగే పరిణామాలను గురించి ఊహించలేక వణికిపోయాను.

ఇది జరిగిన తరువాత ప్రతిరోజూ నందిని యథాప్రకారం ఉదయమే ఇంటికొస్తుంది. ఆమె అలా వచ్చింది మొదలు వంట పని పూర్తి చేసేదాకా బయటే కూర్చుని పేపరుతో కాలక్షేపం చేస్తున్నాను. తర్వాత ఆమెను ఇంటికి పంపేసి నా పనులు పూర్తి చేసుకుని ఇంత తిని ఆఫీసుకెళ్తున్నాను. మళ్లీ సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చిన తరువాత కూడా ఉదయం కార్యక్రమం రొటీనవుతోంది.

బయటవారు ఎవరు చూసినా ''పనిపిల్ల లోపలున్నంత కాలమూ ఆనంద్‌గారు బయటే కూర్చుంటున్నారు సుమా! ఈ రోజుల్లో పెళ్లాం పుట్టింటికి వెళ్లిందంటే చాలు, ఇంట్లో పెద్ద పెద్ద గ్రంథాలు నడిపేవాళ్లే ఎక్కువ. ఈయన మాత్రం లెక్కల్లో మనిషి'' అని వారంతా అనుకోవాలని నా ఆలోచన.

అందుకు తగ్గట్టుగానే చుట్టుప్రక్కల పరిచయస్థులతో-

''ఈరోజుల్లో ఎవర్ని నమ్మగలం. అందుకే మన జాగ్రత్తలో మనమూ వుండడం చాలా మంచిదని నా హద్దుల్లో నేనుంటున్నాను'' అని అవకాశం దొరికిన ప్రతిసారీ చెప్పడం మొదలుపెట్టాను.

అందరూ నా నిజాయితీని మెచ్చుకుంటున్నారు. అదే నాకూ కావాల్సింది.

★★★

పండంటి మగపిల్లాడ్ని చంకనేసుకుని ఐదో నెల రాగానే రాగిణి దిగిపోయింది. దాంతో నాకు వరండాలో గంటలకు గంటలు కూర్చునే కార్యక్రమానికి తెరపడింది.

''నేను లేనంతకాలమూ అయ్యగార్ని బాగా చూసుకున్నావే నందినీ! నీకేమిచ్చినా, ఎంతిచ్చినా రుణం తీరదు'' అనేసింది వచ్చిన రోజునే రాగిణి.

అప్పుడు నేను బెడ్‌రూమ్‌లో వున్నాను. కిచెన్‌లో నందిని, రాగిణిల మధ్య సంభాషణ నాకు చిన్నగా వినిపిస్తోంది.

''ఇందులో నేను సేసిందేవుంది అమ్మగోరూ! అంతా మీరు సెప్పినట్టే సేసాను. అయ్యగోరికి మీరంటే ఎంత వొల్లమాలిన పేమున్నా మగాడికి వుండే సెపలత్వం కూడా వుంది. అందుకే అయ్యగోరి తీరు సుతిమించకుండా మీరిచ్చెళ్లిన సీటీ ముక్క సేతిలో ఎట్టాను. అంతే! ఆ మందుబిళ్లను తెచ్చిన కాణ్నుంచీ అయ్యగోరు నానున్నంతసేపూ ఈది గుమ్మం దాటి నోపలకొత్తే వొట్టండీ అమ్మగోరూ..పాపం..'' కిసుక్కున నవ్వి అంది నందిని.

''చాలా ఉపకారం చేసావే. కానీ నిన్ను అనవసరంగా ఆయన దృష్టిలో తిరుగుబోతును చేసాననే బాధపడుతున్నాను'' నొచ్చుకుంటూ అంది రాగిణి.

''నన్నేటి అనుకున్నా ఇసారం సేదు అమ్మగోరూ! మీరేసిన మంత్రంవొల్ల నానూ దూరంగా వున్న నా పెనిమిటికి అన్నాయం సేయకుండా వున్నాను. నీతి మొగోడికైనా ఆడదానికైనా ఎవులికైనా ఒకటే గందా?''

నందిని మాటల్ని వింటున్న నా కళ్లముందు భూమి గిర్రున తిరుగుతున్నట్లు తోచింది. నాలో చపలత్వం గ్రహించిన శ్రీమతి తెలివిగా తయారుచేసిన మంత్రాన్ని అంతే తెలివిగా నామీద ప్రయోగించిందన్న మాట నందిని.

ఆ రోజు సాయంత్రం మంచి చీరొకటి కొని తెచ్చి రాగిణి చేతుల మీదుగా నందినికి ఇప్పించాను. అప్పుడు చూసాను ఆమె ముఖం వంక. రాగిణి కళ్లలాగే ఆమె కళ్లూ స్వచ్ఛంగా నవ్వుతున్నాయి. ఆ ముఖంలోని పవిత్రత నా కళ్లల్లో ప్రకాశిస్తోంది.

# పుస్తక సమీక్ష

## 1996 తెలుగు కథా సమీక్ష

'ఛానల్ టెలివిజన్' ప్రసారం ఓ ప్రభంజనంలా విజృంభిస్తూన్న వర్తమాన వాతావరణంలో పత్రికల ప్రభావం బాగా తగ్గిపోయింది. ఇది జనవాక్యం! తరిగిపోతున్న సాహితీ విలువలు మరింతగా దిగజారిపోకుండా చూసేందుకు కొందరు సాహిత్యాభిమానులూ, రచయితలూ తమ ఆందోళని వెలిబుచ్చటం ప్రారంభించారు.

అలాంటి సహృదయుల్ని ఉత్తేజపరుస్తూ వారందరినీ ఓ వేదికపైకి చేర్చి తొలుత 'తెలుగుకథ'కు జీవధార నందిస్తూన్న అపర భగీరథుడు శ్రీవేదగిరి రాంబాబు!

'శ్రీవేదగిరి కమ్యూనికేషన్స్' పేరిట శ్రీ రాంబాబు నిర్వహిస్తోన్న నిరంతర కథా యజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగుతోంది.

తెలుగు కథకో గుర్తింపుని తిరిగి తీసుకొచ్చే ప్రయత్నాల్లో భాగంగా గత మూడేళ్ళ నుంచి ఈ సంస్థ 'తెలుగు కథా సమీక్ష' అన్న కథా విశ్లేషణా సంపుటాల్ని విడుదల చేస్తోంది. ఆ రకంగా వెలువడిన పుస్తకమే ''1996 తెలుగు కథా సమీక్ష'' ఈ కథా సంకలనానికి తమ చేయూతనిచ్చిన ప్రఖ్యాత రచయితలు సల్పిన కృషి ఎంతో శ్లాఘనీయం. వారు తెలుగులో వస్తోన్న వివిధ పత్రికల్లో వచ్చిన కథలన్నిటినీ ఎంతో ఓర్పుతో చదివి వాటిలోని కొన్నింటిని ఎన్నుకుని వాటిని విశ్లేషించిన విధానం మాత్రం చాలా బావుంది.

ఈ పుస్తకంలోనే 1996లో వివిధ పత్రికలు నిర్వహించిన కథల పోటీల ఫలితాలూ, వాటికి లభించిన బహుమతుల వివరాలూ వివరంగా పొందుపరుచ బడ్డాయి. అంతేకాకుండా ఈ సంవత్సరం లో వెలువడిన యితర కథా సంపుటాల గురించి కూడా సవివరంగా చర్చించబ డింది. కేవలం రూ.50/-లకే లభించే అందమైన 'బాపు' ముఖచిత్రం కలిగిన ఈ పుస్తకం ప్రతి పాఠకుణ్ణీ తప్పకుండా ఆకర్షిస్తుంది.

**-యస్పీచారి.**

## సాహిత్యమాసపత్రిక 'తెలుగు'

తెలుగు అకాడమి తన మిగతా ప్రచురణలతోబాటు నెలనెలా 'తెలుగు' అనే సాహిత్య మాసపత్రికను తీసుకు వస్తోంది. తెలుగుభాష, సాహిత్యంకి సంబంధించిన పరిశోధనా వ్యాసాలకు వేదిక ఈ పత్రిక. వివిధ రంగాలలో పరిశోధన చేస్తున్న ప్రముఖులు తమ పరిశోధనా సారాంశాల్ని వ్యాసాల ద్వారా మామూలు పాఠకులకు అందించడానికి ఇలాంటి పత్రికలు ఎంతగానో తమ సేవలనందిస్తు న్నాయి.

మార్చ్ 1997 సంచికలో ఆగ్నేయ ఆసియా లిపులకు భారత లిపులకు గల పోలికలు, తాళ్ళపాకవారి 'మేకు', పిడ్జిన్‌లు, క్రియోల్‌లు-ఒక పరిశీలన; హైకూ కవిత, తెలుగు పత్రికల తెలుగు; సైన్స్ ఫిక్షన్, వేమన దృక్పథంలో స్త్రీలు,



తెలంగాణా సాయుధ పోరాటంలో 'జనగామ్' తాలూకా స్త్రీల పాత్ర లాంటి ప్రాచీన, ఆధునిక సాహిత్య విశేషాలతో బాటు భాషా విశేషాలు వున్నాయి. గ్రంథ సమీక్షలు కూడా ఈ పత్రికలో చోటు చేసుకున్నాయి. పత్రిక చివరలో ఆ పత్రికలో పరిశోధనా వ్యాసాలు రాసిన వ్యాసకర్తల చిరునామాలున్నాయి. వాటితోపాటు చిరు పరిచయాలు వుంటే బాగుంటుంది.

పాఠకులలో సీరియస్ పాఠకులూ వుంటారు. అటువంటి వాళ్ళ కోసం తీసుకువస్తున్న ఇలాంటి పత్రికలు వాళ్ళు కొనడానికి మార్కెట్‌లో అందుబాటులో వుంచడానికి అకాడమి కృషి చేస్తే బాగుంటుంది. లేకపోతే ఇలాంటి పత్రికలు తీసుకువచ్చి సంపూర్ణ లాభాన్ని సాధించలేరు. ఈ విషయాన్ని అకాడమి వాళ్ళు తప్పక ఆలోచించాలి.

**-వి.ఆర్.**